తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
శనివారం
11 మే 2024
సంపుటి : 01
సంచిక : 343
పేజీలు : 8
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## ఉమ్మడి పాలకుల కంటే కేసీఆర్ ద్రోహమే ఎక్కువ



- ఉమ్మడి పాలనకన్నా కెసిఆర్ ద్రోహమే ఎక్కువ
- పాలమూరు ప్రాజెక్టులను పడావు పెట్టిన ఘనుడు
- ఎంపిగా ఎన్నుకుంటే ద్రోహం చేసి పోయాడు
- మోడీ అవినీతి పరులను పక్కన పెట్టుకుని నీతి వాక్యాలా
- డికె అరుణ అవినీతి గురించి ప్రజలకు బాగా తెలుసు
- షాద్‌నగర్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు

**తరంగాలు-రంగారెడ్డి,**

తెలంగాణను ఉమ్మడి పాలకుల కంటే కేసీఆర్ ఎక్కువ ద్రోహం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. కెసిఆర్ పాలనలో కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. 2009లో పాలమూరు బిడ్డలు కేసీఆర్ ను గెలిపిస్తే.. పార్లమెంటుకు పోయిండు..తెలంగాణ వచ్చినంక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిండు.. ఉమ్మడి పాలకులకంటే కేసీఆర్.. తెలంగాణ ప్రజలకు ఎక్కువ ద్రోహం చేసిండని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ ప్రాజెక్టులు ఎక్కడివి అక్కడే పూర్తి కాకుండా ఉన్నాయన్నారు. పాలమూరు -మిగతా 2 లో



## దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యం

- రాజ్యాంగ రక్షణెళి కాంగ్రెస్ తమ ప్రధమ లక్ష్యం
- ప్రభుత్వరంగ సంస్థలను మిత్రులకు కట్టబెట్టిన మోడీ
- మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలి
- నల్లగొండ ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

**తరంగాలు-నల్గొండ,**

దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. దేశపు రాజ్యాంగాన్ని మార్చాలనుకోకపోతే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో శుక్రవారం మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లలో దేశంలోని సంపదని, ప్రభుత్వ రంగ సంస్థలను -మిగతా 2 లో



## బీజేపీ ఎజెండాలో పేదలు లేరు

- పెద్దపెద్ద గద్దలే వారి జాబితాలో ఉన్నారు
- చేనేతపైనా జిఎస్టీ వేసి చంపారు
- చేనేతలను ఆదుకున్న ఘనత మాదే
- సిరిసిల్ల కార్నర్ మీటింగ్‌లో కెసిఆర్

**తరంగాలు-రాజన్న సిరిసిల్ల,**

బీజేపీ ఎజెండాలో పేదలు లేరు కానీ పెద్ద పెద్ద గద్దలు ఉన్నారని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదని కేసీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా.. దేవుని పేరు కూడా ఉండాలని వేములవాడ రాజన్న పేరును సిరిసిల్ల జిల్లాకు పెట్టుకున్నాం. లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో ఉన్నాయి. ఏ పార్టీలు ఏం చేశాయో మీకు అందరికీ బాగా తెలుసు. నిన్న ఈ వేములవాడకు ప్రధాని మోదీ వచ్చారు. ఆయన పక్కనే బండి సంజయ్ ఉన్నాడు. దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే ప్రధాని మోదీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజయ్ వేములవాడకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని చెప్పారా..? అది కూడా లేదు. ఇరుకుగా ప్లేస్ ఉందని చెప్పి నేను అక్కడొచ్చి 35 ఎకరాలు ఇప్పించి అభివృద్ధి -మిగతా 2 లో

## దేశం కోసం బిజెపి గెలవాల్సిందే



- పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే
- పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం
- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం
- సనాతన సంస్కృతికి వారసత్వానికి భారత్ నిలయం
- కాంగ్రెస్ హయాంలో బాంబుల మోతలు వినిపించేవి
- వాటిని లేకుండా ప్రజలు స్వేచ్ఛగా తిరిగేలా చేసాం
- కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడడమే అలవాటు
- తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం
- ఎల్బీ స్టేడియంలో ఫినిషింగ్ టచ్ ఇచ్చిన ప్రధాని మోడీ

**తరంగాలు-హైదరాబాద్,**

నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పడొక లెక్క.. అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉర్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, -మిగతా 2 లో



## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

-లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం బెయిల్
-జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు
-జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన
-ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట
-కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు

**తరంగాలు-న్యూఢిల్లీ,**

లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు ఊరట -మిగతా 2 లో

## ఇంకోసారి తప్పు జరగకుండా చూస్తాం

- వాళ్లు చేసిన వ్యాఖ్యలు మా ప్రభుత్వ అభిప్రాయం కాదు
- అలాంటి వైఖరి పునరావృతం కాకుండా చర్యలు
- ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతాంకి కృషి
- మాల్దీవుల మంత్రి మూసా జమీర్ స్పష్టం



న్యూఢిల్లీ, మాల్దీవులు- భారత్ మధ్య కొంత కాలంగా ఓ వివాదం కొనసాగుతోంది. కొద్దినెలల కిందట భారత ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన చేశారు. ఆయన సోషల్ మీడియాలో ఫొటోలు పంచుకున్న నేపథ్యంలో మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ తర్వాత నుంచి రెండుదేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్నాయి. -మిగతా 2 లో



## కళ్యాణలక్ష్మి చెక్కు బౌన్స్.. తులం బంగారం తుస్

- అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్
- హుస్నాబాద్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

**తరంగాలు-హుస్నాబాద్**

కాంగ్రెస్ నేతలు అన్నివర్గాల ప్రజలను మోసం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారని, 5 నెలలవుతున్నా దిక్కులేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రివర్స్ గేర్‌లో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ నిరంతరం -మిగతా 2 లో



## సత్తా లేక పిరికిపందాల్ల బీజేపీ పై తప్పుడు ప్రచారం

- మాకు తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ కావాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శ

**తరంగాలు-హైదరాబాద్,**

దుర్మార్గమైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు చెరో వైపు సత్తా లేక పిరికిపందాల్ల బీజేపీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. ప్రజలు నవ్వుకుంటున్నారని, రేవంత్, రాహుల్, కెసిఆర్ ల సర్టిఫికెట్ బీజేపీ కి అవసరం లేదన్నారు కిషన్ రెడ్డి. మాకు తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ కావాలని, మోడీ -మిగతా 2 లో

# దేశం కోసం బిజెపి గెలవాల్సిందే

(మొదటి తరువాయి)

జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో




ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్రశ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? అహింసో పరమోధర్మో అనేది ఇండియా సిద్ధాంతం. వసుధైక కుటుంబం, బుద్ధం శరణం గచ్ఛామి.. ప్రజాసేవే భగవాన్ సేవ. నరుడే..నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతం. వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్ధాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడద నేది భాజపా సిద్ధాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు. తాజాగా ఇక్కడ ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ కూడా మొదలైంది. మూడో ఆర్ అంటే.. రజాకార్ ట్యాక్స్. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోంది. రాష్ట్రానికి 4 వందేభారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు?' అని మోదీ ప్రశ్నించారు. ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు. ఏది ఏమైనప్పటికీ?భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. సత్యమేవ జయతే భారతదేశం ఆలోచన.. అహింస అత్యున్నత మతం. భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః. భారతదేశం ఆలోచన అంటే? అహింసో పరమ ధర్మం: ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా, బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఆప్ దీపో భవ ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్ భారతదేశం ఆలోచన? దాతృత్వ సాతాన్ విభూతే: భారతదేశం ఆలోచన: మానవ సేవయే.. మానవ సేవ భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్: సర్వభూతానన్ ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం. భారతదేశం ఆలోచన? దేవుడు గొప్పవాడు భారతదేశం ఆలోచన.. మనిషిలో నారాయణుడు, జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన ? దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ. ఐడియా ఆఫ్ ఇండియా?మా విద్విషవహై. ఐడియా ఆఫ్ ఇండియా? మిచ్ఛామి దుక్కడం. భారతదేశం ఆలోచన.. లక్ష్మణుడికి తన బంగారు లంకపై ఆసక్తి ఉండేది. తల్లి జన్మస్థలం, స్వర్గం, స్వర్గం, పేదరికం, జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి.. నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు.

# ఉమ్మడి పాలకుల కంటే కెసిఆర్ ద్రోహమే ఎక్కువ

(మొదటి తరువాయి)

బిడ్డల బతుకు ల్లో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నేను ప్రజల ఆశీర్వాదంతోటి ముఖ్యమంత్రిని అయ్యా..తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యతను మీబిడ్డగా తీసుకున్నా అని ప్రజలనుద్దేశించి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత డీ కే అరుణపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. డీకే అరుణను జెడ్పీటీసీ నుంచి మంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇయ్యాల డీకే అరుణను ప్రజలు గుర్తు పడుతున్నారంటే అది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ అన్నారు. నమ్మిన పార్టీని, మోసిన కార్యకర్తలకు అన్యాయం చేసి డీకే అరుణ శత్రువు పక్కన చేరిందన్నారు. కాంగ్రెస్ ను ఓడిస్తా.. రేవంత్ రెడ్డిని పడగొడ్తానని సవాల్ చేస్తుందన్నారు. 70 యేళ్ల తర్వాత పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయితే.. డీకే అరుణ బొడ్డు కత్తి పెట్టుకొని కాంగ్రెస్ పార్టీని ఓడిస్తా అంటే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు. నేడు పాలమూరు జిల్లాలో పర్యటించిన మోదీ పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హోదా గురించి మాట్లాడకపోవడం బాధాకరమని చెప్పారు.తాము అధికారంలోకి వచ్చి 100రోజుల్లో ఎలా



దోచుకున్నామో మోదీ చెప్పాలని ప్రశ్నించారు. దొంగ సారాయి, కల్తీ కల్లు, కమిషన్లు తీసుకున్న డీకే అరుణను ఆయన పక్కన కూర్చోబెట్టుకుని తమ గురించి మాట్లాడితే ప్రజలు ఎలా నమ్ముతారని నిలదీశారు. తన జిల్లాకు వచ్చి తన గురించి మాట్లాడి తననే అవమానిస్తావా అని మండిపడ్డారు. జిల్లాలో డీకే అరుణ చరిత్ర ఏంటో తన చరిత్ర ఏంటో ప్రజలను అడిగితే తెలుస్తుందని అన్నారు. ఆమె కుటుంబం అంటే కేడీ కుటుంబం అని తెలుసుకొని మాట్లాడాలన్నారు. తులసివనం లాంటి పాలమూరులో గంజాయి మొక్కలు వచ్చాయని ఆరోపించారు. దొంగలు ఎవరో గుర్తు పెట్టి వారిని బొంద పెడుతామని హెచ్చరించారు. ఓడించం అనే తమ మీద కోపంతో కేసీఆర్ బీజేపీతో వెళ్తున్నాడు కానీ అది మొదటికే మోసం అని తెలుసుకోలని హితవు పలికారు. మతాల మధ్య సామరస్యం తెచ్చి ఒకరికొకరు కలిసి ఉండడంతో అభివృద్ధి సాధ్యమని వివరించారు. దేవుడి పేరు మీద భిక్షం ఎత్తుకొని గెలవాలని బీజేపీ అనుకుంటుందని విమర్శించారు. ఈ ఎన్నికలు పాలమూరు పౌరుషానికి ఢిల్లీ సుల్తాన్‌లకు మధ్య పోటీ అని తెలిపారు. కారు కార్ఖానాకి పోయింది అని బస్సులో పిట్టలదొర బయలుదేరారని ఎద్దేవా చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న పవిత్ర జహంగీర్ పీర్ దర్గా సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ఎన్నికల్లో వంశీచందంంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వంశీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యం

(మొదటి తరువాయి)

మోదీ ఆత్మీయ మిత్రులకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలని ప్రశ్నించారు. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో స్థాపించిన పెద్ద సంస్థలను మోదీ తీసేశారని విరుచుకుపడ్డారు. ఎలక్టో బాండ్ పేరుతో చందాలు ఇచ్చిన వారికే మోదీ దందాలు ఇచ్చారని విమర్శించారు. తమకు అనుకూలంగా ఉండే వారిపై రూ.13వేల కోట్ల ట్యాక్స్ వేసి ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మోదీ హామీలు ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు వేస్తామని చెప్పిన మోదీ వాగ్దానం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నెర వేర్చిందని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీ తెరిచి చూపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాంచ్ న్యాయ్, 25 గ్యారెంటీలను అమలు చేస్తామని మాటిచ్చారు. కులగణన, జనగణన చేసి అందరికీ న్యాయం చేస్తామని ఉద్ఘాటించారు. కుల గణన చేశాక ఇంట్లో ఓ మహిళకి రూ.లక్ష నగదు జమ చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మూత పడటం ఖాయమని హెచ్చరించారు.

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

(మొదటి తరువాయి)

లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజ్రీవాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. అయితే, జూన్ 2న మళ్ళీ కోర్టులో సరెండర్ కావాలని ఆదేశించింది. కాగా, కేజ్రీవాల్ జూన్ 5వరకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కేజ్రీవాల్ అరెస్ట్ అయిన 50రోజుల తర్వాత బెయిల్ మంజూరైంది. దీంతో ఆప్ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సుప్రీమ్ నిర్ణయం పట్ల ఢిల్లీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై మే 24న సమగ్ర విచారణ జరుపుతామని వాయిదా వేసింది. సిబిఐ కేసులో కవిత ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఇది మే 13న విచారణకు వచ్చే అవకాశం ఉంది. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న కవిత బెయిల్ కోసం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడంతో కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారించగా ఈడీకి నోటీసులు జారీ చేసింది. సమగ్ర విచారణ కోసంమే 24 కు వాయిదా వేసింది.

## బీజేపీ ఎజెండాలో పేదలు లేరు

(మొదటి తరువాయి)

చేసే ప్రయత్నం చేశాను. బండి సంజయ్ రూపాయి అడగలేదు.. మోదీ ఇవ్వలేదు అని కేసీఆర్ మండిపడ్డారు. ఇది చేనేతలు ఎక్కువగా నివసించే ప్రాంతం. గతంలో చేనేతల ఆత్మహత్యలు జరిగితే కన్నీళ్లు పెట్టుకున్నా.. బాధపడ్డాను. అనేక స్కీమ్స్ తెచ్చి బతుకమ్మ చీరలు, స్కూల్ డ్రస్సులు, క్రిస్మస్, రంజాన్ కానుకలు ఆర్డర్లుగా ఇచ్చి చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాం. రూ. 372 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇవ్వమని అడిగితే నిరోధ్‌లు, పాపడలు అమ్ముకోండని కాంగ్రెస్ నేతలు అంటే కోపం వచ్చి ఒక మాట అన్నాను. దాంతో నా మీద 48 గంటల నిషేధం పెట్టారు. చేనేత, పద్మశాలిలను అవమానించారని మాట్లాడితే నిషేధం పెట్టారు. దేశంలో తొలిసారి చేనేత మీద జీఎస్టీ వేసిన మొదటి ప్రధాని మోదీ. ఏ ప్రధాని కూడా చేనేతపై జీఎస్టీ విధించలేదు. కానీ మోదీ విధించారు. చేనేతలకు ఉన్న ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని స్కీమ్స్ రద్దు చేశారు మోదీ. చేనేత కార్మికులంటే లెక్కనే లేదు. బీజేపీ ఎజెండాలో పేదలు, కార్మికులు, రైతులు, ఆటో రిక్షా కార్మికులు ఉండనే ఉండరు. పెద్ద పెద్ద గద్దల ఎజెండా ఉంటది. అదానీ అంబానీ లాంటి లక్షల కోట్ల శ్రీమంతులకు కార్పొరేట్ ట్యాక్స్‌లు రద్దు చేస్తరు తప్ప పేదవాళ్లకు మంచి చేయలేదు అని కేసీఆర్ మండిపడ్డారు. 2014లో నేను ప్రధానిగా గెలిచిన తర్వాత 15 లక్షలు ఇస్తానని చెప్పాడు. 15 లక్షలు కాదు.. పదిహేను రూపాయాలు కూడా రాలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ రాలేదు. అచ్చేదిన్ రాలేదు. బేటీ పడావో బేటి బచావో వచ్చిందా..? జన్ ధన్ ఖాతా ఏమైనా జరిగిందా?? డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్టే కానీ ఏం జరగలేదు. ఎవరికి కూడా న్యాయం జరగలేదు. గొల్లకుర్మలకు గొర్రెలు ఇస్తుంటే అడ్డు పడ్డరు. మోదీ గెలిస్తే పెట్రోల్, డిజీల్ ధర 400 దాటుతది. మోసపోతే గోసపడుతాం.. జాగ్రత్త అని మనవి చేస్తున్నా అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రచారంలో వినోద్ కుమార్, కెటిఆర్ పాల్గొన్నారు.

## సత్తా లేక పిరికిపందాల్ల బీజేపీ పై తప్పుడు ప్రచారం

(మొదటి తరువాయి)

లేని భారతాన్ని చూడలేమన్నారు. ఎవరు బాధపడ్డ తెలంగాణ అభివృద్ధి కి కమిట్ మెంట్ తో పనిచేస్తామన్నారు. గాడిద గుడ్డు ను నెత్తిన పెట్టుకొని తిరుగుతున్నాడు రేవంత్ రెడ్డి కి సిగ్గుండాలని, 9 లక్షల కోట్లకు పైగా తెలంగాణ కోసం కేంద్రం ఖర్చు చేసిందన్నారు కిషన్ రెడ్డి. మిడిమిడి జ్ఞానం తో రేవంత్ రెడ్డీ ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ తెలంగాణ ను సర్వనాశనం చేస్తుంది%౩% ఆ పార్టీ అవినీతికి పాల్పడుతోందని ఆయన వ్యాఖ్యానించారు.హైకమాండ్ ఆదేశాలతో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రజలను కలిశామన్నారు. కాంగ్రెస్‌కు విమర్శించడానికి ఏమీలేకనే దుష్ప్రచారాలు చేస్తోందని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ల అంశంపైనా కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేసిందని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాటలను ఏ ఒక్కరూ సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. రిజర్వేషన్ల అంశంపై డైరెక్ట్ చేసిన రాహుల్ గాంధీ సినిమా ఫ్లాప్ అయిందన్నారు. కాంగ్రెస్.. సెకండ్, థర్డ్ ప్లేస్ వస్తుందని భావించి.. రేవంత్ రిజర్వేషన్ల అంశాన్ని ప్రచారం చేస్తున్నారన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు బౌన్స్.. తులం బంగారం తుస్

(మొదటి తరువాయి)

ఉండేదని, ఇప్పుడు నిత్యం సరఫరా నిలిచిపోతున్నదన్నారు. రైతులు, నిరుద్యోగులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు.

కల్యాణ లక్ష్మి చెక్కు బౌన్స్ అయింది.. తులం బంగారం తుస్సుమన్నదని చెప్పారు. పెండ్లి చేసుకున్న వాళ్లకు తులం బంగారం ఇస్తామన్న హామీ అమలు కాలేదన్నారు. పైగా కాంగ్రెస్ వచ్చాక బంగారం ధరలు కొండెక్కాయని, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ నిలిచిపోయిందని చెప్పారు. కేసీఆర్ కిట్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రియాంక గాంధీ గతంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి హుస్నాబాద్‌కు వచ్చినప్పుడు తాము గెలిస్తే ఇక్కడ మెడికల్ కాలేజీ ఇస్తామని చెప్పారని గుర్తించారు. ఆ హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళల ఖాతాల్లో రూ.2500 జమ చేశామని రాహుల్ గాంధీ చెప్పారని, ఆయన అబద్దాల గాంధీగా మారారని చెప్పారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రూ.15 వేల రైతుబంధు, ధాన్యానికి రూ.500 బోనస్ రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన రాహుల్ గాంధీ మీటింగ్ తుస్ మన్నది. 30 వేల కుర్చీలు వేసి కూలర్లు పెడితే పట్టుమని 3 వేల మంది కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రోడ్డు మీదకి పోయి లోపలకు రండని బ్రతిమిలాడిన ఎవరూ వస్తలేరని చెప్పారు.

## ఇంకోసారి తప్పు జరగకుండా చూస్తాం

(మొదటి తరువాయి)

అయితే ఇలాంటి పరిస్థితి మరోసారి జరగకుండా చూస్తామని ఆ దేశ విదేశాంగమంత్రి మూసా జమీర్ హామీ ఇచ్చారు. మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్ మనదేశానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వాళ్లు చేసిన వ్యాఖ్యలు మా ప్రభుత్వ అభిప్రాయం కాదని మేం స్పష్టం చేశాం. అలా జరిగి ఉండాల్సింది కాదు. అలాగే అలాంటి వైఖరి పునరావృతం కాకుండా మేం తగిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో అపార్థాలు చోటుచేసుకున్నాయి. ఇప్పుడు ఆ దశను దాటేశాం. భారత్-మాల్దీవుల ప్రభుత్వాలు జరిగిన విషయాన్ని అర్థం చేసుకున్నాయి" అని వెల్లడించారు. పరస్పర ప్రయోజనాల ఆధారంగానే ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతవుతాయి స్పష్టం చేశారు. ఇటీవల ఆ దేశ అధ్యక్షుడు ముయిజ్జు తీసుకున్న భారత వ్యతిరేక నిర్ణయాలు కూడా ఇరుదేశాల మధ్య దూరాన్ని పెంచాయి. ఈ సమయంలోనే జమీర్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మన విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, ఇరుదేశాల పరస్పర ప్రయోజనాలు, సున్నితాంశాలు.. ఒకరినొకరు అర్థం చేసుకోవడంపై ఆధారపడి ఉంటాయని ఈ సమావేశంలో జైశంకర్ స్పష్టం చేశారు. తాము పొరుగు వారికి ప్రథమ ప్రాధాన్యం (నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ) విధానానికి కట్టుబడి ఉన్నామని, మాల్దీవులకు అవసరం ఉన్న ప్రతిసారీ ఆదుకున్నామని గుర్తు చేశారు.

# ప్రముఖ అంబేద్కర్ వాది బి బొమ్మల కటయ్య యాది లో

## ( 2024 మే 11 కట్టయ్య 3 వ వర్ధంతిని పురస్కరించుకొని )





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి**

కాకతీయ గడ్డ మీద కరీమాబాద్ ముద్దుబిడ్డ బొమ్మల కటయ్య వరంగల్ అంబేద్కర్ కటయ్య గా ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుపరిచితుడు తాను విద్యార్థిగా ఉన్నప్పుడు బుద్ధుడు. అంబేద్కర్ జీవిత చరిత్రలను చదివినాడు. కుల వివక్షత,దోపిడీ,అన్యాయం, అక్రమాలు,హింసలు వీటిని రూపుమాపడం కోసం తన జీవిత లక్ష్యంగా ఎంచుకొని అట్టి సమస్యల సాధన కోసం జీవితాంతం కృషి చేసి నాడు వృత్తిరీత్యా కాజీపేట లో రైల్వే ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ ప్రవృత్తిగా సామాజిక సేవలో భాగంగా సామాజిక అంశాలపై పోరాటాలు చేయడం. అన్యాయం జరిగిన చోట ప్రత్యక్షమై ప్రశ్నించడం తన నైజం భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న. చిన్న రాష్ట్రాల ప్రదాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యొక్క సిద్ధాంతాలను తన ఆశయాలను గ్రామాలలో ప్రచారం చేయడం. విద్యార్థులను. యువకులను. చైతన్య పరచడం. అంబేద్కర్ యువజన సంఘాల స్థాపన కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాను తిరగని గ్రామం అంటూ లేదు. హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం స్థాపన కోసం ఎంతగానో కృషి చేశారు. కరీమాబాద్ లో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం కృషి చేయడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అంబేద్కర్ సిద్ధాంతాలను. బుద్ధుని బోధనలను తీసుకెళ్లడంలో తాను ఎంతో శ్రమించారు. కాకతీయ యూనివర్సిటీ సే నెట్ నెంబర్ గా తన సేవలను అందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా సేవలందించారు. కొన్ని సంవత్సరాల క్రితం చంద్రు . సమ్మ. గిరిజనుల హత్యను ఖండించారు. భూమిక. ప్రియాంక. గురుకుల విద్యార్థుల హత్యలను కూడా ఖండించారు . ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా సేవలందించారు. బౌద్ధ దీక్ష తీసుకొని అదే మార్గంలో బుద్ధిష్ట్ గా జాతీయ కార్యదర్శి గా సేవలు అందించారు. తన కుటుంబంలో జరిగిన ప్రతి. శుభ. అశుభ. కార్యక్రమాలను బుద్ధిష్ట్ సాంప్రదాయం ప్రకారం నిర్వహించాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి మైనారిటీ కమిషన్ సభ్యులుగా సేవలందించారు . నిత్యం తెల్లటి వస్త్రాలు ధరించి కల్మషం లేని చిన్న పెద్ద తేడా లేకుండా కలుపుగోలుతనం తో జీవించాడు. జిల్లాలో ప్రజల యొక్క సమస్యలను తన సమస్యలుగా భావించి అధికారులకు ప్రజాప్రతినిధులకు వివిధ వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. సమస్యల సాధన పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావుడు. ఉమ్మడి వరంగల్ జిల్లా లో దళిత ప్రజా సంఘాలకు వాటి ఏర్పాటు కోసం ముఖ్య భూమిక పోషించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బొమ్మల కటయ్య ఆశయాలలో ఒకటైన వరంగల్ లో బుద్ధ విహార్ ఏర్పాటు చేయాలని తన ఆశయాలను కొనసాగించడంలో భాగంగా వరంగల్ లో బుద్ధ విహార్ ఏర్పాటు చేస్తే తనకు నిజమైన నివాళి గా ఉంటుంది. వరంగల్ నగరంలో ప్రభుత్వ భూమిని గుర్తించి బుద్ధ విహార్ ఏర్పాటు చేయాలి.నాగార్జునసాగర్ లో ఏర్పాటుచేసిన బుద్ధ విహార్ తర్వాత 2 వబుద్ధ విహార్ గా వరంగల్ లో ఏర్పాటు చేయాలి. వరంగల్ ప్రాంతం కాకతీయ సామ్రాజ్యం నుండి పేరు ప్రతిష్టలు పొందిన మహానగరం. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు వరంగల్ ప్రాంతం రవాణా సౌకర్య పరంగా ఒక జంక్షన్ పాయింటుగా ఉంటుంది. వరంగల్ నగరంలో కరీమాబాద్ ప్రాంతంలోబొమ్మల కట్టయ్య విగ్రహాన్ని తన తృతీయ వర్ధంతి అయిన 11 మే 2024 రోజున శంకుస్థాపనకు ప్రభుత్వ పరంగా



ఏర్పాట్లు చేయాలనిబొమ్మల గట్టయ్య అభిమానులు కోరుతున్నారు.సభలు సమావేశాలకు. తప్పనిసరిగా సమయపాలన. క్రమశిక్షణ తో హాజరు అయ్యేవారు. దళిత రత్న. ప్రజా రత్న. బిరుదులు పొందారు.తన కుటుంబ సభ్యులు తన సతీమణి ఎల్ల భాయి కి కూడా బౌద్ధ దీక్ష ఇప్పించారు. కుమారుడు అంబేద్కర్ కూడా తన మార్గంలో నడిచే విధంగా సాంప్రదాయంవారసత్వంగా అందించారు. 2021 మే 11 రోజునతాను తుది శ్వాస విడిచారు. 2024 మే 11 రోజున తన తృతీయ వర్ధంతి ఈ సందర్భంగా తాను జీవితాంతం ప్రజల కోసం. ప్రజల సమస్యల కోసం. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషిచేసిన తీరును గుర్తు చేసుకోవడం జరుగుతుంది.జోహార్ బొమ్మల కట్టయ్య.



# మహబూబాబాద్ జిల్లా ప్రధాన మరియు సెషన్స్ కోర్ట్ సంచలన తీర్పు

**-గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష....**
**-ఒకేసారి నిందితులకు లక్ష రూపాయల జరిమాన, జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్...**






**తరంగాలు న్యూస్ మహబూబాబాద్....**

జిల్లా చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు ఇచ్చిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సుమారు 40 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మరిపెడ పోలీసులు పరిశీలించిన పిదప (%ఖీ×=చీూ%:212/2021)కేసు నమోదు చేసి కోర్టులో దావా దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, మరిపెడబంగ్లాకు చెందిన బ్రమవత్ రాములుకి,భూక్యా సురేష్ అనే ఇద్దరు నిందితులకు10 సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమాన, జరిమాన కట్టని యెడల అదనంగా మరో ఆరు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ శిక్ష విధించినట్లు కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు.

# బండి మాధవరావు అధ్యక్షతన కాంగ్రెస్ లో చేరికలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం నగరంలోని 58 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి మాధవరావు ఆధ్వర్యంలో ,రమణగుట్ట(115బూత్) ప్రాంతనివాసి తంగిరాల శ్రీకాంత్ (బన్ను) నేత్రుత్వంలో, శీలం వివేక్ ,పెద్దపల్లి శ్రావణ్ ,గోగుల నాగేంద్రబాబు ,సోమాపొంగు సతిష్ ,వత్సవాయి సతీశ్ గౌడ్ ,గుంపుల గోపి 350 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావీద్ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ సంజీవరెడ్డి భవన్ లో జరిగింది. జిల్లా, నగర అధ్యక్షులు విడి విడిగా మాట్లాడుతు యువత రాహుల్గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళుతు కాంగ్రేసు ను బలపరచాలన్నారు. శ్రీకాంత్ మాట్లాడుతు 58వ డివిజన్ లో కాంగ్రేసు పార్లమెంట్ అభ్యర్ది కి మెజారిటీ ఓట్లు వచ్చెలా కృష చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కమలం గుర్తుకు ఓటేద్దాం - మోదీజీని మరోసారి ప్రధానిని చేద్దాం..."




**తరంగాలు-వెల్దండ**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్దండ మండలం పెద్దపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్వకుర్తి నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ జనార్ధన్ రెడ్డి. నాగర్ కర్నూలు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శ్రీ పోతుగంటి భారత్ ప్రసాద్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గోన్న ఎంపిటిసి చక్రవర్తి, మోహన్ రెడ్డి, రాంరెడ్డి , రామస్వామి,కోండల్ రెడ్డి, సత్యనారాయణ, మల్లేష్ గుప్తా,అంజయ్య, సాయి, కృష్ణమాచారి వారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారం కోసం ఉపాధి బాట పట్టిన నాయకులు

## -పని ప్రదేశాల్లో ప్రచారం చేస్తున్న నాయకులు..



**తరంగాలు-అశ్వారావుపేట**

ఎన్నికల ప్రచారం శనివారం నుండి ముగియడంతో నాయకులు ఎన్ని కళ లు ప్రదర్శించాలో అన్నింటిని చాకచక్యంగా ప్రదర్శిస్తున్నారు.ఉపాధి కూలీలే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు కూలీలు కంటే ముందే ఉపాధి పని ప్రదేశాలకు చేరుకుంటున్నారు. ఎన్నికల కరపత్రాలు,నమూనా బ్యాలెట్ వెంట తీసుకెళ్ళి కూలీలకు ఒకరు కొరకు పోటీగా మజ్జిగ,సీతలా పానీయాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో మొత్తం 46 వేలు పై చిలుకు ఓటర్లు ఉన్నారు. ప్రతీ పార్టీ, నాయకులు రోజు వారీ ఉపాధి కూలీకి వెళ్ళే 3 వేలు పై చిలుకు ఓటర్లు ను మాత్రమే ఓట్లు అడుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఒకరు మజ్జిగ ఇస్తే మరొకరు కూల్ డ్రింక్స్ ఇస్తున్నారు. అంటే ఆయా నాయకులు ప్రచారం చేస్తూ ఫొటోలు కు ఫోజులు ఇచ్చే ప్రాధాన్యత నిజంగా పార్టీ కోసం, దాని విజయం కోసం ఇవ్వడం లేదేమో అనిపిస్తుంది అని కూలీలే వ్యాఖ్యానిస్తున్నారు.

# కేసీఆర్ కార్నర్ సమావేశాన్ని విజయవంతం చేయండి



**తరంగాలు- తొగుట**

తెలంగాణ ప్రధాత, సిద్దిపేట ముద్దుబిడ్డ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్నర్ సమావేశం ను విజయవంతం చేయలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపిన ప్రకారం సాయంత్రం 6 గంటలకు సిద్దిపేట లోని అంబెడ్కర్ చౌరస్తా వద్ద కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొంటారని తెలి పారు. కావున ఈ సమావేశానికి తొగుట మండలం లోని ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, గ్రామ, భూత్, యూత్, విద్యార్థి, సోషల్ మీడియా శ్రేణులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావుని అధిక మెజారిటీతో గెలిపించాలి



**తరంగాలు-శంకరపట్నం**

కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకై ప్రచారం చేస్తూ అధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు వెలమరెడ్డి రాజిరెడ్డి అన్నారు.శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారికి మా మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ సందర్భంగా వెలమారెడ్డి రాజిరెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడము ఉన్న ఉద్యోగాలను తీసివేస్తూ గవర్నమెంట్ ఆస్తులను అమ్మడం లీజుకి ఇవ్వడము ఆదాని, అంబానీ లకు దారా దత్తం చేయడం జరుగుతుందన్నారు.కొన్ని సంవత్సరాల క్రితం కార్మికులు వారి త్యాగాలు ఆత్మబలిదానాలతో సాధించుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తుదని, ఎనిమిది గంటలు సాధించుకున్న పని టైమును 12 గంటలకు పెంచారని అదేవిధంగా రెండు సంవత్సరాల క్రితం ఢిల్లీ నడిబొడ్డున రైతులు, ధర్నాలు, ఉద్యమాలు చేస్తుంటే 2000 మందిని పొట్టన పెట్టుకున్నారని నల్ల చట్టాలను అమలు చేస్తు కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత నల్ల డబ్బులు వెలికి తీస్తానని రైతులకు కుటుంబానికి 15 లక్షలు వారి ఖాతాలో జమ చేస్తానని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఏది? ఒకటి ఇంతవరకు ఇవ్వలేకపోయిదని,నమ్మకద్రోహం చేసిన బిజెపి ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. వారి మాటలను వారి చేతులను అరికట్టాలంటే ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సిపిఎం పార్టీ మద్దతిస్తు ఆయన గెలుపు పై కృషి చేస్తామనిఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు ఇమ్మడి చక్రపాణి, కనకం తిరుపతి, సమ్మయ్య,రాచర్ల బుచ్చయ్య,తోట వెంకటేష్,రవి, ఆకుల కొమురయ్య, రాజు, సది, చిన్నవేణి ఐలయ్య,శివాజీ,శంకర్,కుమార్,లు పాల్గొన్నారు

# సిపిఐ సిపిఎం పార్టీల నియోజకవర్గస్థాయి సమావేశం

**-వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య నీ లక్ష మెజారిటీతో గెలిపించాలి**






**తరంగాలు న్యూస్ తొర్రూర్...**

సిపిఐ సిపిఎం బలపరిచిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై సిపిఐ సిపిఎం పార్టీల పాలకుర్తి నియోజకవర్గం స్థాయి సమావేశం లైయన్స్ భవన్లో సిపిఎం సిపిఐ మండల కార్యదర్శిలు ఎండి యాకుబ్ , బంధు మహేందర్ ల అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథి, మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని ఓడించి డాక్టర్ కడియం కావ్య ని గెలిపించాలని వారు కోరారు. దేశంలో 10 సంవత్సరాలు అధికారులు ఉన్న బిజెపి దేశాన్ని సర్వనాశనం చేసిందని దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని కూడా ప్రైవేటుపరం చేసిందన్నారు. రాజ్యాంగ హక్కులను పూర్తిగా కాలరాశి దళితుల మీద దాడులు మైనార్టీల మీద దాడులు మహిళలపై దాడులు ఇలా అనేక రకాలుగా తన మనువాద సిద్ధాంతంతో పరిపాలన కొనసాగించిందన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి దేశంలో ఇండియా కూటమిని గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, జనగామ జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ రామచంద్రయ్య సురేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య సంచు సంతోష్, జీడి ఎల్లయ్య గాజు యాకయ్య మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమసత్యం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్, హెూమ బిక్షపతి జమ్మల శ్రీను మార్క సాంబయ్య, గణపురం లక్ష్మణ్, మంగళపల్లి మల్లయ్య, ప్రభాకర్, చారి , దుర్గయ్య, ఆమీర్ ప్రజానాట్యమండలి కళాకారులు ఆ రెల్లి రవి, బోరా స్వామి, కేతరాజు పుల్లయ్య గజ్జి రామ్మూర్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సంక్షేమ పాలన'

**-చామల కిరణ్ కుమార్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలి**

**-పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి**

**తరంగాలు-పెద్ద అంబర్పేట్**

**తట్టిఅన్నారంలో ముమ్మరంగా గడపగడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం**



అబ్దుల్లాపూర్ మెట్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని, కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని తట్టిఅన్నారం, జీవీఆర్ కాలనీలలో మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని, కార్యక్రమాలను, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల గురించి బ్యాలెట్ నమూనా ద్వారా ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మున్సిపల్ ఉపాధ్యక్షులు దేవిడి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. వరుస ఎన్నికల కోడ్ రావడంతో సంక్షేమ పథకాలకు కొంత జాప్యం చోటుచేసుకున్న మాట వాస్తవమేనని, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని తరిమికొట్టేందుకు ప్రజలందరూ యుద్ధం కావాలని పిలుపునిచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసిఆర్ ప్రభుత్వం ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి హామీ ఇస్తే వాటిని అమలు చేసే వరకు వదిలి పెట్టేది లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థించారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో తట్టి అన్నారం, పరిసర ప్రాంత కాలనీ ప్రజలకు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి చాడ లోకెందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదర్శన్, జగన్ రెడ్డి, ఆదమ్ షఫీ, ఎండీ రియాసత్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆశ్వక్ అలీ, సుక్క నర్సింహా, ఏరుకల రవి, ఆంజనేయులు, చిన్న మౌలాలి, నందు, సురేష్, లోకేష్, సంపత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను గెలిపిస్తే మల్లు రవి సేవకుడిగా పనిచేస్తాడు

**-కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి**

**తరంగాలు-వనపర్తి**



నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపిస్తే నాయకుడిగా కాకుండా మీకు సేవకుడిగా పని చేస్తాడని కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆరవ వార్డు మెట్పల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నందిమల్ల చంద్రమౌళి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, ఇక కేంద్రంలోనూ అధికారంలోకి వస్తే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు నాగర్ కర్నూల్ అభివృద్ధి చెందాలంటే చేయి గుర్తుకు ఓటువేసి మల్లు రవిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, ఆగస్టు 15లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, మహా లక్ష్మీ పథకాన్ని ఎన్నికల కోడ్ ముగియగానే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రజలందరు ఆశీర్వదించి మల్లు రవిని పార్లమెంట్‌కు పంపితే కేంద్రం నుంచి నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి కృషి చేస్తారన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు

**-సతీసమేతంగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి.**

**తరంగాలు-కుత్బుల్లాపూర్**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గా జు ల రా మ రా ం ం మహాదేవపురం కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 12వ వార్షికోత్సవంలో సతీ సమేతంగా పాల్గొన్న..... టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నరెడ్డి. ఈ కార్యక్రమంలో సొంటిరెడ్డి పున్నారెడ్డి శ్రీ శిరిడి సాయిబాబాని దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించడం జరిగినది.

# భార్యా, భర్తల మధ్య వివాదం.. భర్త ఆత్మ హత్యాయత్నం..



**తరంగాలు-అశ్వారావుపేట**

భార్యా భర్త మధ్య తలెత్తిన వివాదం క్షణికావేశానికి లోనైన భర్త పెట్రోలు పోసుకుని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటనలో పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ సమయస్ఫూర్తితో మంటలు ఆర్పి ప్రాణాపాయం నుండి కాపాడిన వైనం ఒకటి శుక్రవారం అశ్వారావుపేట లో చోటు చేసుకుంది. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట పంచాయితి పరిధిలోని నందమూరి కాలనీలో శుక్రవారం భార్య,భర్తల మధ్య ఘర్షణ జరిగింది. భార్యపై కోపంతో క్షణికావేశానికి గురైన రాహుల్ అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించాడు. పెట్రోలింగ్ విధుల్లో ఉన్న పీసీ మనోజ్ మంటల్లో చిక్కుకున్న రాహుల్ పై అందుబాటులో ఉన్న ఇసుక పోసి మంటలు ఆర్పాడు. హుటాహుటిన అంబులెన్స్ సహాయంతో హాస్పిటల్ కు తరలించాడు. తన వృత్తి ధర్మాన్ని నిర్వహించి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ మనోజ్ ను పోలీస్ సిబ్బంది తో సహా పలువురు అభినందిస్తున్నారు.

## మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత..



**తరంగాలు-సూర్యాపేట కలెక్టరేట్**

మొక్కల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో డ్రైడే నిర్వహణలో భాగంగా మొక్కలకు అదనపు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంకతో కలసి నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణం సమతుల్యం గా ఉండాలన్న, వర్షాలు పడాలన్న మొక్కల సంరక్షణ చేపట్టాలని సూచించారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అలాగే నర్సరీలలో మొక్కలకు ఎండ తీవ్రత దృష్ట్యా తరుచుగా నీటిని అందించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వాములవారి లింగోటం నుండి కాంగ్రేస్ పార్టీలోకి చేరికలు



**తరంగాలు-చౌటుప్పల్ రూరల్:**

చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు చౌటుప్పల్ వైస్ఎంపీపీ ఉప్పు భద్రయ్య ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్ నాయకులు బోడిగె ఆనంద్ గౌడ్ పాల్గొన్నారు. కాంగ్రేస్ పార్టీలో చేరిన వారిలో మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ డిల్లి జనార్దన్ రెడ్డి మునూరు కాపు సంగం ప్రధానకార్యదర్శి కేశెట్టి కృష్ణ రజక సంఘమ్ అధ్యక్షులు బాతరాజు వెంకటేష్ విశ్వకర్మ మనిమయ సంగం అధ్యక్షులు పంతంగి బిక్షమా చారి ఉన్నారు

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం

**తరంగాలు--పెద్దవూర**



మండలం లోని చలకుర్తి గ్రామంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం శుక్రవారం ఉదయం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి తలుపు తడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వివరించారు. అలాగే ఈ నెల 13వ తేదీన జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో 3వ వరుస క్రమంలో గల హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అమలు చేయుచున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల పల్లి లలిత వెంకట్ రెడ్డి,తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, గిరిబాబు, భాస్కర్ రెడ్డి,పిల్లి శంకర్, గోదల యాదిరెడ్డి, గగ్గేనపల్లి సాంబా రెడ్డి, సుధాకర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, గిరిబాబు, భాస్కర్ రెడ్డి,పిల్లి శంకర్, గోదల యాదిరెడ్డి, గగ్గేనపల్లి సాంబా రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే దేశం సుభిక్షం

**తరంగాలు-ముత్తారం**



కాంగ్రెస్ తోనే దేశం సుభిక్షంగా ఉంటుందని హరిపురం మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా అన్నారు శుక్రవారం గ్రామంలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు, 500 గ్యాస్ సిలిండర్ ,ఆరోగ్యశ్రీ కి 10 లక్షలు,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ని అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రెటరీ చేనవేన సాయికుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ , కార్యదర్శి కూస సంపత్, యూత్ అధ్యక్షుడు అనుమ సంపత్, సినియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి , రామంచ సమ్మయ్య, కుమార్ , సంతోష్ , ఓదెలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్నర్ మీటింగ్లో మాజీ మంత్రి పువ్వాడ





**-నామ విజయాన్ని కాంక్షిస్తూ పువ్వాడ ప్రచారం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

బి ఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు గెలుపును కాంక్షిస్తూ ఖమ్మం నగరం త్రీ టౌన్ పరిధిలో,ఒన్ టౌన్ పరిధిలో, డివిజన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాలు తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి కేసీఆర్ తెలంగాణ ను సాధించారని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిందన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అన్ని సంక్షేమ పథకాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, అసలు వారికి ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. అధికారంలో వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా నేటి వరకు పెంచుతామన్న పెన్షన్ పెంచలేదన్నారు. రూ. 500 కే గ్యాస్ అన్నారు.. అయ్యిందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలకే దిక్కులేదు బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నపుడు అనేక మర్లు చెప్పా.. మీకు ఇష్టమైన సీరియల్ చూడాలంటే కరెంట్ రెప్పపాటున పోదు.. కానీ కాంగ్రెస్ వచ్చాకా మహిళలు ఇంట్లో చూడగలుగుతున్నారా చెప్పాలన్నారు. నగరంలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళ క్రింద నగరంలో వాటర్ ట్యాంకర్ లు గల గల తిరిగేవి.. బి ఆర్ ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి త్రాగునీటి పై ప్రత్యేక ప్రణాళిక చేశామని చెప్పారు. గడచిన తొమ్మిది ఎండాకాలం లలో ఒక్క వేసవి లో కూడా త్రాగునీటి కొరత రాకుండా చూశామని, ఎన్నడూ వాటర్ ట్యాంకర్ లు నగరంలో సంచరించేవి కాదన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఐదు నెలక్కునే త్రాగునీటి కి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మళ్ళీ ప్రతి రోజూ వాటర్ ట్యాంకర్ లు గల గల తిరుగుతా ఉన్నాయని వివరించారు. ఖమ్మం లో పారిశుధ్యంలో నెంబర్ వన్, త్రాగునీటి పంపిణీలో నెంబర్ వన్, రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణంలో నెంబర్ వన్ ఇలా అనేక కార్యక్రమాల్లో ముందంజలో నిలిపిన అని అన్నారు. ఇదే త్రీ టౌన్ ప్రాంతంలో మురికి కూపంగా ఉన్న గొల్లపాడు ఛానల్ ను రూ. 70 కోట్ల తో అభివృద్ధి చేస్తే.. దానికి రూ. 170 కోట్లు అని అసెంబ్లీ ఎన్నికల్లో అసత్య ప్రచారం చేసి ప్రజల్లో తప్పుడు సమాచారం పంపారు అని అన్నారు. అప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన పని ఇప్పుడు కాంగ్రెస్ ఎందుకు చేయలపోతుంది..? ఇది మీ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ప్రజల పై ప్రేమ ఉంటే ఇలానే చేస్తారా.. ఇందుకేనా మిమ్మల్ని ప్రజలు నమ్మి ఓట్లు వేసింది.. ప్రజలకు కనీసం త్రాగునీరు కూడా ఇచ్చే దుస్థితి లేకపోవడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి స్థాయిని మరచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని పంచ ఊడదీస్తా, లుంగీలో తొండలు వదులుతా, గుడ్లు పీకి గోలీలు ఆడుకుంటా అనే అనడం మీ స్థాయిని చెప్తుంది అన్నారు. ముఖ్యమంత్రి హోదా లో ఉన్నపుడు హుందాతనంగా ఉండాలి కానీ చిల్లర మాటలు మాట్లాడటంతో మీ మనస్తత్వం అర్థం అవుతుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించి వారు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యలు నెరవేరాలంటే బి ఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వర రావు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆర్ జే సి కృష్ణ, లక్ష్మి ప్రసన్న, మాజి డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కొత్తా వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, పసుమర్తి రాం మోహన్, మక్బూల్, దాదే అమృతమ్మ, తోట ఉమారాణి, కన్నం వైష్ణవి, మక్బూల్, పల్లా రోజ్ లీన, నాయకులు మాటేటి నాగేశ్వర రావు, తోట రామారావు, గడ్డం త్రిలోక్, సాయి కిరణ్, రుద్రగాని ఉపేందర్, తోట వీరభద్రం, రవి నాయక్, బండారు శ్రీనివాస్, తోగారు భాస్కర్, పారా ఉదయ్, షకీన, గౌతమ్ బాబా, గార్లపాటి సంతోష్, గోళ్ళ వెంకట్, తౌసిఫ్(బాబా) తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కాదు ..ప్యాకేజీల ప్రవీణ్

**-లోక్ సభ ఎన్నికల్లో ఓడించండి.**
**-సిర్పూర్ విద్యార్థి జేఏసీ నాయకులు దుర్గం వినోద్**



**తరంగాలు-అచ్చంపేట**

భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాదు.. ప్యాకేజీల ప్రవీణ్ కుమార్ అని , లోక్ సభ ఎన్నికలలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఓడించాలని సిర్పూర్ నియోజకవర్గం విద్యార్థి జేఏసీ నాయకులు దుర్గం వినోద్ నాగర్ కర్నూలు జిల్లాప్రజలకు పిలుపునిచ్చారు. అచ్చంపేట ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాతు. బహుజన వాదంతో అధికారం దక్కించుకోవాలని ప్రయత్నంలో బీఎస్పీలో చేరారు. సిర్పూర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పోటీ చేసి సాధ్యంకాలను అమలు చేసి ప్రజలను మోసం చేశారు. అబద్ధాల మాటలతో భోజన వాదంతో దళిత ప్రజలతో మమేకమై. సాధ్యం కానీ మాటలతో ప్రజలను నమ్మించారు. బహుజన వాదాన్ని దొర గడిలో బంధి చేశారని ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గం ప్రజలను ఏ విధంగా మోసం చేశాడో ..అదేవిధంగా ఈరోజు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ప్రజలను మోసం చేయడానికి వచ్చారని వారు ఆరోపించారు. సిర్పూర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేవలం 43 వేల ఓట్లతో మూడో స్థానంలో నిలిచారని ఆరోపించారు. బిజెపితో చీకటి ఒప్పందని కుదుర్చుకున్నారని అందుకే ఎన్నికల సందర్భంలో ఎక్కడ కూడా బిజెపి అభ్యర్థులను బిజెపి పార్టీని అయినా విమర్శించలేదని ఆరోపించారు. భవిష్యత్తు కాలంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బహుజన బదులు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు ఈ విలేకరుల సమావేశంలో చెన్నకేశవులు ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్ సందీప్ ఉన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

**-: ఎమ్మెల్యే కేపీ.వివేకానంద.**



**తరంగాలు-కుత్బుల్లాపూర్**

మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మద్దతుగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేస్తూ ఈరోజు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో దుందిగల్ మున్సిపాలిటీకి చెందిన మల్లంపేట్, భౌరంపేట్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి మే 13 పోలింగ్ రోజు పోలింగ్ బూత్ లలో తీసుకోవలసిన చర్యలను బూత్ ఇన్చార్జులు, ఏజెంట్లకు వివరించారు. అనంతరం గాగిల్లాపూర్, దుండిగల్ గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బహదూర్ పల్లి, డి పోచంపల్లి వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవిని గెలిపించండి : శ్రీనివాస్ గౌడ్



తరంగాలు-కద్తాల

కద్తాల మండలం పల్లెచెల్క తండాలో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి కి మద్దతుగా టీపీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యట నర్సింహ్మ , డిసిసి ,ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కద్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హీరా సింగ్ , కద్తల్ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్, సరికొండ ఎంపీటీసీ రాములు గౌడ్ ,డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్ తో... కలసి ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు . ఈసందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ .... రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అనేక పథకాలను అమలు చేశామని వెల్లడించారు. అబద్దాల బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ తోనే దేశం అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు . . బీజేపీ, బిఆర్ఎస్ లకు ఓటేస్తే ఐదేళ్లు మనం వెనక్కి వెళ్ళిపోవాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థి మల్లు రవికి ఓటును వేసి ఆశీర్వదిస్తే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతాడని యాట నర్సింహ్మ అన్నారు. ఈకార్యక్రమంలో పలేచెల్క తండా మాజీ ఉప సర్పంచ్ సీతారాం నాయక్, దీపల నాయక్ రమేష్ నాయక్ , మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భారతాన్ని సృష్టించిన బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదాం

-సీపీఐ నాయకులు



తరంగాలు-వనపర్తి

యువతకు ఉపాధి చూపడంలో బిజెపి ప్రభుత్వం విఫలం.. ఉద్యోగ అవకాశాలు లేక నాన అవస్థలు పడుతున్న నిరుద్యోగులు. ప్రైవేటీకరణ పేరుతో దేశాన్నే అమ్మడానికి చూపుతున్న బిజెపి.. ఆకలి చావులకు బిజెపి కారణం చెప్పాలన్న సీపీఐ.. కాంగ్రెస్ హామీలు పేదవాడి ఇంట్లో సిరిసంపదను సృష్టిస్తాయి.. కౌన్సిలర్ సత్యం, వనపర్తి పట్టణంలో భగత్ సింగ్ నగర్ శ్వేతా నగర్ లో కాంగ్రెస్ సిపిఐ శ్రేణులు, కాంగ్రెస్ అభ్యర్థి.డాక్టర్ మల్లురవి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ వనపర్తి జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపాలకృష్ణ, జె రమేష్ లు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న దేశం భారత్ అని అలాంటి భారతదేశంలో యువతకు ఉపాధి చూపడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు ఉపాధి అవకాశాలు లేక యువత తప్పుదారి పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 15లలో నిరుద్యోగం 8 శాతం నుంచి 42 శాతానికి పెరిగిందని వారు పేర్కొన్నారు. ఆకలి సూచీలో భారత్ 108వ స్థానంలో ఉండడం దురదృష్టకరమన్నారు నేటి నవీన కాలంలో కూడా ఆకలితో చనిపోయే వారి సంఖ్య భారత్ లోనే ఎక్కువ ఉండడం. బిజెపి పరిపాలనకు నిదర్శనం అన్నారు. చిన్నచిన్న దేశాలు అభివృద్ధి వైపు దృష్టి పెట్టి దూసుకుపోతుంటే భారత్ లో మాత్రం మతతత్వ విద్వేష రాజకీయాలు రెచ్చగొట్టి ఓట్లను దండుకునే ప్రయత్నం బిజెపి చేస్తుందని వారు ఎద్దేవా చేశారు. రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతన్నల పోరాటంపై పోలీసులను ఉసిగొల్పి లాంటి చార్జీ బాష్పవాయువు.నీటి పిరంగులు ప్రయోగించిన చరిత్ర బిజెపి కుందని రైతు పోరాటంలో 750 మందికి పైగా రైతుల చావుకు బిజెపి సమాధానం చెప్పాలన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి ఉపాధి హామీ పథకాన్ని ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించకుండా బీజేపీ అడ్డుకుందన్నారు.ఇండియా కూటమిలో అధికారంలోకి వస్తే ఉపాధి హామీ పథకానికి రోజు కూలి రూ. 400 వస్తుందన్నారు. 22వ వార్డు కౌన్సిలర్ సత్యం సాగర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చినటువంటి హామీలు పేదవాడు ఇంట్లో సిరిసంపదలు సృష్టిస్తాయని తెలిపారు. సబ్బండవర్గాలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించిందన్నారు. డాక్టర్ మల్లు రవి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ సిపిఐ శ్రేణులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న కురుమయ్య. చంద్రశేఖర్.జె నరేష్. నజీర్ అశోక్.రాంబాబు.కాంగ్రెస్ నాయకులు.లతీఫ్. రఘు.అలివేలమ్మ. సైదా బేగం. శ్యామల, లీలావతి. తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా 891వ బసవ జయంతి వేడుకలు

-సామ్యవాద సాకారానికి పాటు పడిన సమాజ సంస్కర్త బసవేశ్వరుడు
-ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భండారు ఉమామహేశ్వర రావు





తరంగాలు / పాలకుర్తి

సామ్యవాద సాకారానికి పాటు పడిన సమాజ సంస్కర్త, ఆదర్శ సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన పునీతుడు బసవేశ్వరుడని శ్రీ శైవ మహా పీఠం వరంగల్ శాఖ%ఎ%అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భండారు ఉమామహేశ్వర రావు అన్నారు. శుక్రవారం బసవేశ్వరుని 891 వ జయంతి వేడుకలు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన పరిసరాలలోని సోమనాథ స్మృతి వనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుని విగ్రహానికి ఆహుతులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం సోమనాథ కళా పీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా ఉమా మహేశ్వర రావు పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలో మొదటి సంపద సంస్థ (పార్లమెంట్) రూపకల్పన చేసింది బసవేశ్వరుడని అన్నారు. ఆచారాల పేరుతో పాతుకు పోతున్న మూఢాచారాలను ధిక్కరించిన హేతువాదని అన్నారు. అస్పృశ్యత వంటి దురాచారాలను తునునాడిన వీర శైవుడని శివ భక్తి అనే ఏక సూత్రంతో ప్రజలను ఏకం చేసిన విశ్వ గురువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ శైవ మహా పీఠం వరంగల్ శాఖ కార్యదర్శి ముదిగొండ విశ్వనాథం, కోశాధికారి కస్తల రామలింగేశ్వర రావు, శివపురం వీరభద్రయ్య, పులిపాక రాజవీరు, సోమనాథ కళాపీఠం కార్యదర్శి ఇమ్మడి దామోదర్, కోశాధికారి రాపాక విజయ్, నీలిమ, సభ్యులు బజ్జూరి వేణుగోపాల్, మెరుగు మధు సూదన్, గూడూరు లెనిన్, దేవస్థానం అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డి వి ఆర్ శర్మ, సిబ్బంది కొత్తపల్లి వెంకటయ్య, ఆంజనేయులు, వీరమనేని యాకాంత రావు, గజ్జి సంతోష్, పులి గణేశ్ పోతన సాహిత్య కళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్, వన్నాల ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# యువత,విద్యార్థి భవిష్యత్తు బాగుండాలంటే ఆర్.ఎస్.ప్రవీణ్ గెలవాలి

-చట్టసభలకు మాదిగలకు కాంగ్రెస్ టికెట్లు ఇవ్వకుండా అన్యాయం
-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



తరంగాలు-గోపాల్ పేట్

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గోపాల్ పేట మండలం ఎదుట్ల, ఏదుల,చెన్నారం గ్రామాలలో ప్రవీణ్ కుమార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారం ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్ లలో మాట్లాడుతూ 80లక్షల జనాభా ఉన్న మాదిగలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించలేదని అన్నారు.మన కష్ట సుఖాలు తెలిసిన ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఆయనను గెలిపిస్తే నాకు తోడుగా ఉండి నియోజక వర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటారని అన్నారు. 10లక్షల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ప్రవీణ్ కుమార్ అని హరిజన, గిరిజన,బడుగు బలహీనవర్గాలకు,మైనార్టీలకు సేవ చేస్తారని అందుకే కెసిఆర్ దీవించిన ప్రవీణ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ గెలుపును ఆపలేరు

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్.



తరంగాలు-కుత్బుల్లాపూర్

వామపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ను గెలిపించాలని కోరుతూ నేడు సీపీఐ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ నుండి జగతగిరిగుట్ట వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు హాజరై మాట్లాడుతూ బీజేపీ హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలు పెరిగిపోయాయని,దళితులు, మహిళల పై అత్యాచారాలు , నిరుద్యోగం,విద్వేష పెరిగిపోయాయని వీటి గురించి మాట్లాడకుండా ప్రజలను మతం,దేవుడు పేరిట మభ్యపెట్టడానికి చూస్తున్నారని, కానీ ప్రజలు అన్ని తెలుస్కున్నారని కావున బీజేపీ ఓడిపోవడం ఖాయమన్నారు. మోడీ ఓడిపోతానని తెలిసి ఇష్టం వచ్చినట్లు ముస్లిం,పాకిస్తాన్ అంటూ 70 సంవత్సరాలలో ఏ ప్రధాని చెప్పని అబద్దాలు మోడీ చెప్పారని కావున ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులు ఈ సారి కాంగ్రెస్ కు మద్దతు తెలిపాయని కావున మేధావులు, కార్మికులు, రైతులు, ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు హరినాథ్, స్వామి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ ్,మునిసిపల్ అధ్యక్షుడు రాములు,సదానంద్ శాఖ కార్యదర్శులు వెంకటేష్, సాయిలు ,సహాదేవరెడ్డి, శేఖర్ సుధాకర్, మహిళ సంఘం అధ్యక్షురాలు హైమవతి, ఇమామ్, నర్సింహ,రాజు, ,చారి,చంద్రమ్మ, సుజాత, కలమ్మ, భాగ్యమ్మ, సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మున్సిపాలిటీ లో జోరుగా ప్రచారాన్ని నిర్వహించిన కౌన్సిలర్ శ్రీదేవి గౌతమ్ గౌడ్



తరంగాలు-కొల్లాపూర్

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు 19వ.వార్డు కౌన్సిలర్ శ్రీదేవి గౌతమ్ గౌడ్. ఈ సందర్భంగా ఆమె కొల్లాపూర్ మున్సిపాలిటీలో ప్రతిఇంటింటికి,షాపు షాపుకి తిరుగుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి తమ అమూల్యమైన ఓటును వేసి వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.అనేక దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన ఏదైనా పార్టీ ఉందంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు దానిని గమనించి అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ హస్తంగుర్తుకు ఓటు వేసి మల్లు రవి ని గెలిపించాలని, రాష్ట్రంలో ప్రభుత్వం పార్టీని గెలిపిస్తే ప్రజలకు కావాల్సిన పథకాలు అందుతాయని ఆ విధంగా ప్రజలు ఆలోచన చేసి రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సుహాస్ కొత్త సినిమా..గొర్రె పురాణం

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథా, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం. బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు. అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నీస్ సాధిస్తుందో చూడాలి.

# తెలుగులో కన్నా మళయాలమే బెటర్



**సంయుక్త మీనన్**

తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్ గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్÷న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.

# పెళ్లి కాకుండానే తల్లి కాబోతున్న ఫరియా అబ్దులా..

మొదటి చిత్రంతోనే బ్లాక్ బస్టర్ కొట్టింది ఫరియా అబ్దుల్లా ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అనుదీప్ కేవీ దర్శకత్వం వహించిన జాతి రత్నాలు చిత్రంలో నవీన్ పోలిశెట్టి, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రలు చేశాడు. చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయం అందుకుంది. జాతి రత్నాలు సినిమా ద్వారా పాపులర్ అయినా లాయర్ పాత్రలో ఫరియా నటన నవ్వులు పూయిస్తుంది.. తన క్యూట్ అందాలతో మాటల తో ప్రేక్షకుల మనసులు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. జాతి రత్నాలు అనంతరం ఆ రేంజ్ హిట్ మరలా పడలేదు. తరువాత మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ చిత్రంలో గెస్ట్ రోల్చేయగా తరువాత బంగార్రాజు మూవీలో ఫరియా ఐటెం సాంగ్ చేసింది. తరువాత రవితేజ నటించిన రావణాసుర చిత్రంలో ఫరియా అబ్దుల్లా కీలక రోల్ చేసింది. రావణాసుర సైతం ఆశించిన స్థాయిలో ఆడలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వ్యక్తిగత జీవితం గురించి ఫరియా ఆసక్తికర కామెంట్స్ చేసింది. నాకు వివాహ వ్యవస్థ మీద పెద్దగా నమ్మకం లేదు. పెళ్లి ఖచ్చితంగా చేసుకోవాలని అనుకోవడం లేదు. పెళ్లి అయితే అవుతుంది లేకుంటే లేదు. పెళ్లి గురించి ఎలాంటి ఆలోచన చేయలేదు అని తెలిపింది ఫరియా. కానీ నాకు పిల్లలు అంటే ఇష్టం. పిల్లల్ని ఎలాగైనా కనొచ్చు. వాళ్ళను మంచిగా పెంచేందుకు తండ్రి బాధ్యతగా ఉండాలి. నాకు మ్యారేజ్ కాన్సెప్ట్ అంటేనే భయం వేస్తుంది... అని ఫరియా కుండబద్దలు కొట్టారు. కాబట్టి ఫరియా పెళ్లి చేసుకోకుండానే భవిష్యత్ లో తల్లి అవనుందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు.



# ఓటీటీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్న రామ్ పోతినేని.?



టాలీవుడ్ నటుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని డిజిటల్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. అప్పుడెప్పుడో ఇస్మార్ట్ శంకర్‌తో హిట్ కొట్టిన రామ్‌కి మళ్లీ సరైన హిట్ పడలేదు. ఈ మధ్య బోయపాటి డైరెక్షన్‌లో వచ్చిన స్కంద కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. ముఖ్యంగా మూవీలోని కొన్ని సన్నివేశాలు అయితే మీమర్స్ పండగా చేసుకున్నారు. ఇక ఈ సినిమా అనంతరం స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో రామ్ డబుల్ ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం ముంబైలో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా చేస్తునే రామ్ ముందు జాగ్రత్తగా డిజిటల్ ఎంట్రీ ఇచ్చే ప్లాన్ లో ఉన్నాడని టాక్ నడుస్తోంది. దీనికి సంబంధించి రీసెంట్‌గా నెట్‌ఫ్లిక్స్‌తో చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తుంది. నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి రామ్ పోతినేని ఒక వెబ్ సిరీస్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం. అయితే ఇది ఏ జోనర్‌లో రాబోతుంది అనేది మాత్రం ఇంకా తెలియలేదు. కాగా దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు రామ్ దర్శకుడు హరీష్ శంకర్‌తో కూడా ఓ సినిమా చేసేందుకు చర్చలు జరుపుతున్నాడు. ఇందుకోసమే కొద్దిరోజుల క్రితం రామ్.. హరీష్ శంకర్‌ని కలిసి స్క్రిప్ట్ కూడా విన్నాడట. త్వరలోనే ఈ కాంబో కూడా ఓకే అయ్యే అవకాశం ఉంది.

# బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక



తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే సూర్యతో కచ్చితంగా కలిసి నటిస్తానని స్పష్టంచేశారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**